

మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

బుధవారం 10- 06 - 2025

4 పేజీలు




# 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి

- నిమ్మల రామానాయుడు. నీటిపారుదల శాఖ మంత్రి..
- ప్రాజెక్టు నిర్మాణ పనుల వేగవంతం చూసి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు..





**పోలవరం, జూన్ 10 మనం న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు పనులను అధికారులతో కలిసి నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరిశీలించారు. ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ పనులు, గ్యాప్ 1 పనులు, వైబ్రో కాంప్రెషన్ పనులను మంగళవారం దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు 3సార్లు ప్రాజెక్టును సందర్శించారని,పక్కా ప్రణాళికతో ప్రాజెక్టు దయా ఫ్రంమ్ వాల్ పనులు 2025డిసింబర్ నాటికి, పోలవరం ప్రాజెక్టు 2027 డిసెంబర్ నాటికి పూర్తయ్యే లక్ష్యం గా షెడ్యూల్ కి అనుగుణం గా పనులు జరిగే విధం గా అడుగులు వేస్తున్నారని,ఇప్పటికే డయా ఫ్రంమ్ వాల్ నిర్మాణం 360 మీటర్లకు కొద్దీ కాలం లోనే వేగంగా జరుగుతుందన్నారు.గాప్ 1కి సంబంధించి ఈసిఆర్ఎఫ్ డ్యామ్ 2026 కి పూర్తి చేసే లక్ష్యం గా పనులు మొదలు పెట్టడం జరిగిందని,గ్యాప్ 2కి సంబంధించి వైబ్రో కాంప్రెషన్ పనులు పనులను పూర్తి చేసి ఈ ఎడాది గ్యాప్ 2లో కూడా ఈసిఆర్ఎఫ్ పనులు మొదలు పెట్టి 2027డిసింబర్ కల్లా పూర్తి చేసే లక్ష్యం దిశగా ఉందన్నారు. ఈ పనులు వర్షా కాలం లో కూడా ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించే విధంగా ఎగువ కాపర్ డ్యామ్ కి కూడా సపోర్ట్ గా బట్రస్ డ్యామ్ పనులు 80శాతం పూర్తి చేసామని అన్నారు. షెడ్యూల్ ప్రకారమే ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయాన్నారు. అనంతరం ప్రాజెక్టు నిర్మాణ అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతుంటే ప్రతిపక్ష వైసిపి చూసి ఓర్వలేక అసత్య కథనాలు ప్రచురిస్తూ, పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఒక రాయిని కూడా జరపకుండా పనులు చేయడంలో నిర్లక్ష్యం వహించిన వైసిపీ,కూటమి ఆధ్వర్యంలో ఇప్పటికే పోలవరం హెడ్ వర్క్స్ 80 శాతం పనులు పూర్తయ్యాయని, వైసీపీ ప్రభుత్వం చేయలేనిది కూటమి ప్రభుత్వం లో చంద్రబాబు పోలవరం ప్రాజెక్టులో పనులను వేగవంతం చేసి చూపెడుతున్నారని అన్నారు. డి వాల్ 1.5 మీటర్లు మందంతోనే నిర్మిస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వైసిపి నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మద్ది ఆలయాన్ని దర్శించినకున్న జిల్లా జెసి, ఎస్పీ దంపతులు



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్10 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం ల్లో వున్నా మద్ది ఆంజనేయ స్వామి ని మంగళవారం ఏలూరు జిల్లా జేసి ధాత్రి రెడ్డి ఎస్పీ ప్రతాప్ కిషోర్ దంపతులు దర్శించుకున్నారు. తొలుత ఆలయ ఈవో ఆలయ అధికారులు వీరికి పూర్ణ కుంభ స్వాగతం చేశారు. ఆలయంలో ప్రత్యేకపూజల చేసిన అనంతరం స్వామి వారి చిత్ర పటాన్ని ప్రసాదాన్ని ఈవో చందన అందజేసి దాన్ని ఏమంటారు నం వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. వారి వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీవో స్థానిక ఎమ్మార్వో పోలీసులు తదితరులు ఉన్నారు.

# రైతులకు అండగా ప్రభుత్వం





## ఆధునిక వ్యవసాయ పని ముట్లు పంపిణీ

**తాళ్లపూడి, జూన్ 10 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని కి అన్నివిధాల అండగా ఉంటోందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో లక్షలాది రూపాయల వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ పై అంధ చేశారు. తాళ్లపూడి వ్యవసాయ శాఖ ఏ.ఓ రుచిత మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీ పై అందించిన పనిముట్లు 21 మంది రైతులకు అందించామని తెలిపారు. రూ .12,99,505/- సబ్సిడీతో పవర్ టిల్లర్స్ 8, రోటావెటర్లు 8, కల్టీ వెటర్లు 4, పవర్ స్ప్రేయర్ 1 మరియు రూ. 7,84,000/- సబ్సిడీతో డ్రోన్ 1 ని రైతులకు అందచేసి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆంధ్రాషుగర్స్ జె.ఎం.డి పెండ్యాల అచ్చిబాబు, కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, టూమెన్ కమిటీ సభ్యులు, జొన్నలగడ్డ, కంటమని స్థానిక కూటమి నాయకులు నియోజకవర్గ జనసేన నాయకులు టి.వి.రామారావు మండలం లోని ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొత్తూరు చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



- పాదం ప్రసాద్ కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు..
- పోలవరం ఎంఎల్ఏ చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి రామానాయుడికి వినతిపత్రం అందజేత...

**పోలవరం, జూన్ 10 మనం న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు సందర్శనకు విచ్చేసిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో కలిసి కొత్తూరు చెరువు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తూరు చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి కి కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాదం ప్రసాద్ మాట్లాడుతూ ఇసుక కాలువకు పడిన గండ్లకు శాశ్వత మరమ్మత్తులు చేయుటకు, కడమ్మ కాలవ పూడిక, జంగిల్ తీయుటకు, మంగళ వారి కురివిడి రిపేర్ చేయుటకు, జోడిమళ్ళ కురువిడి చెక్ డ్యామ్ నిర్మాణం చేయుటకు, కర్రీ పంపు బోధికి చెక్ డ్యామ్ నిర్మాణం చేయుటకు, కడమ్మ కాలవ నుండి కృష్ణారావుపేట పుంత రోడ్డుకు లింకు కలుపుటకు, కృష్ణారావుపేట బాడవ రోడ్డు నుండి గాడాల చెరువుకు రోడ్డు పొడగించుటకు, కామాయమ్మ చెరువు తూము మరమ్మతులు చేయుటకు, కొత్తూరు చెరువు పూడికతీయుట, జంగిల్ క్లియరెన్స్, గట్టుపై గ్రావెల్ వేయుటకు నిధులు మంజూరు చేసి కొత్తూరు చెరువు అభివృద్ధికి సహకరించాలని నీటిపారుదల శాఖ మంత్రి కి పైన తెలిపిన సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసినట్లు పాదం ప్రసాద్ తెలిపారు. ఆయన వెంట టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నునకాని రాంబాబు, టౌన్ ప్రెసిడెంట్ పోతుల శ్రీనివాసరావు,గోపి తదితరులు ఉన్నారు.

## ధన శైల రామాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట జూన్ 10 మనం న్యూస్ :** పట్టణంలోని ధన శైల రామాలయం (పెద్ద రామాలయం) లో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ధన శైల రామాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజగోపాల్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు వారికి సాదర స్వాగతం పలికి పూజలు నిర్వహించి ఆశీర్వచనాలను అందించారు. ఈనెల 2వ తారీఖున ధన శైల రామాలయంలో పున ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా జరిగిన విషయం విధితమే.

మనం

బుధవారం 11 - 06 - 2025

# కూటమిపాలన లో మహిళలకు రక్షణ కరువు

## వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ మహిళ నేతల ధ్వజం

**జగ్గయ్యపేట జూన్ 10 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలను కప్పిపుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతోందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ మహిళా నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక వైయస్ఆర్ సీపీ కార్యాలయంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు.బి

ఈ సందర్భంగా జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చల్లా సుశీల, అంగన్ వాడీ విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు ధారావత్ శ్యామల తదితరులు మహిళా నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా మహిళలు, చిన్నారుల మీద దాడులు జరుగుతుంటే ఈ ప్రభుత్వం, పోలీసుల్లో ఎందుకు చలనం లేదని ప్రశ్నించారు. అనంతపురంలో ఇంటర్ చదువుతున్న గిరిజన బాలికను బీర్ బాటిల్తో కొట్టి చంపితే ఇంతవరకు కదలిక లేదని, తన కుమార్తె




కనిపించడం లేదని జూన్ 3వ తేదీనే బాలిక తన్మయి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆరు రోజుల తర్వాత బాలిక శవమై తేలడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. అనంతపురం జిల్లాలో ఒక దళిత విద్యార్థినిని 14 మంది టీడీపీ యువకులు నెలపాటు దారుణంగా అత్యాచారం చేసి వేధించినా, నిందితులపై చర్యలేవని నిలదీశారు. ఈ ఘటనలో బాధితురాలికి ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. రాష్ట్రంలో కూటమి పాలనలో మహిళలపై జరుగుతున్న దారుణాలను సాక్షి ఎప్పటికప్పుడు బయటపెడుతుంటే ఈ ప్రభుత్వానికి వణుకు పుడుతోందని అందుకే సాక్షి మీడియాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టార్గెట్ చేశారని తేల్చి చెప్పారు. శాంతిభద్రతలు పరిరక్షణలో సీఎం చంద్రబాబు, హెూంమంత్రి అనిత దారుణంగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు కిడ్నాప్ కు గురయ్యారని చెప్పిన పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న వారి ఆచూకీ ఎక్కడ పవన్ అంటూ వారు ప్రశ్నించారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు షేక్ మున్నీహీరా, నియోజకవర్గ మహిళా నాయకురాళ్ళు పుల్లంశెట్టి పద్మావతి, పత్తిపాటి అన్నమ్మ, దారెల్లి పద్మ, కూచిపూడి కమలమ్మ, సంధ్య, జ్యోతి, దేవకన్న, దేవి, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# "సాక్షి"పై కదంతొక్కిన కూటమి మహిళలు

## ఆజాద్ చౌక్ నుంచి దేవీచౌక్ వరకూ మహిళలు భారీ ర్యాలీ

## దేవీచౌక్‌లో "సాక్షి" దినపత్రికి ప్రతులు దహనం

## మహిళలకు సాక్షి యాజమాన్యం క్షమాపణ చెప్పాలని డిమాండ్







**రాజమహేంద్రవరం, జూన్ 10, మనం న్యూస్ :** సాక్షి ఛానెల్లో నిర్వహించే లైవ్ విత్ కేఎస్ఆర్ కార్యక్రమంలో రాష్ట్ర రాజధాని అమరావతిపైన, రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన మహిళలపై జర్నలిస్టు వివిఆర్ కృష్ణంరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాజమహేంద్రవరం సిటీ నియోజవర్గంలోని కూటమి మహిళలు కదంతొక్కారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ రాజమహేంద్రవరం మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి సారధ్యంలో ఆజాద్ చౌక్ నుంచి దేవీచౌక్ వరకూ వందలాది మంది మహిళలు సాక్షి యాజమాన్యానికి, టీవీ ఛానెల్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. దేవీచౌక్ చేరుకుని అక్కడ "సాక్షి" దినపత్రిక ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకురాళ్లు మాలే విజయలక్ష్మి, కోసూరి చండీప్రియ, తురకల నిర్మల, కప్పల వెలుగు కుమారి, కె హారిక తదితరులు మాట్లాడారు. వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజుపైన, కార్యక్రమాన్ని నిర్వహించిన కొమ్మినేని శ్రీనివాసరావుపైన, సాక్షి యాజమాన్యంపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు కృష్ణంరాజు అమరావతిని వేశ్యల రాజధానిగా, ఎయిడ్స్ రోగుల కేంద్రంగా అనడం సబబుకాదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతిని 'దేవతల రాజధాని'గా అభివర్ణించారని అన్నారు. అలాంటి రాజధాని అమరావతి మహిళలను అవమానించి, పరువు నష్టం కలిగేలా ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, సాక్షి ఛానెల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణంరాజు ఆ వ్యాఖ్యలు చేసిన సమయంలో యాంకర్‌గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదని, సాక్షి యాజమాన్యం కూడా ఆ వ్యాఖ్యలను ప్రసారం కాకుండా అడ్డుకోలేదని పేర్కొన్నారు. వీరందరి పైనా కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా, రాజధానిని, మహిళలను అవమానించే చర్యలకు దిగితే సహించేది లేదన్న సందేశాన్ని పంపాలని కోరారు. చరిత్రలో అమరావతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, బౌద్ధ క్షేత్రంగా, ఒకప్పటి రాజ్య రాజధానిగాను అమరావతి ఉందని గుర్తు చేశారు. ఆ కారణంగానే ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజధాని పేరును అమరావతిగా నిర్ణయించడాన్ని రాష్ట్రంలోనూ దేశంలోనూ అనేకమంది హర్షించారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజధాని తరలింపు నిర్ణయం చేసినప్పుడు దానికి వ్యతిరేకంగా అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని కోరుతూ జరిగిన ఉద్యమంలో మహిళలు ప్రధానమైన భూమిక పోషించారన్నారు. ఇలాంటి నేపథ్యంలో సాక్షి టీవీ ఛానెల్ చర్చలో అమరావతిని వేశ్యల రాజధానిగా పేర్కొంటూ కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. ఇది రాజధాని ప్రాంత ప్రజలను, మహిళలనే కాక మొత్తం రాష్ట్ర ప్రజలను కూడా అవమానించటమేనని అన్నారు. ఈ వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. మూడు రాజధానుల పేరుతో జగన్ ప్రభుత్వం మహిళలను రోడ్డెక్కించి వీధుల పాలు చేశారని విమర్శించారు. భూములిచ్చిన రైతులు తీవ్ర బాధలు పడ్డారని పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలను వేశ్యలని, ఎయిడ్స్ రోగులంటూ మాట్లాడటం జర్నలిస్టు వృత్తికే కళంకమని తెలిపారు. వారు తక్షణం రాష్ట్ర ప్రజలకు, మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా కాలువల పూడికతీత పనులు

## -అనుమతులు లేకుండానే పనులు నిర్వహణ

## చోద్యం చూస్తున్న అధికారులు

**గొల్లప్రోలు, జూన్10 మనం న్యూస్ :** పంట కాలువల పూడిక తీత పనులు నామమాత్రంగా చేపట్టడంపై అన్నదాతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గొల్లప్రోలు మండలం సీతానగరం రెవిన్యూ ఆయకట్టు పరిధిలో 10వ నెంబర్ టీసీ లోని వీర్రాజు కాలువ తవ్వకం పనులు అస్తవ్యస్తంగా చేపట్టారు.పనులుకు సంబందించి అనుమతులు పూర్తి స్థాయిలో రాకుండానే కాలువ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు అత్యుత్సాహంతో తుతూ మంత్రంగా పనులు నిర్వహించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రొక్లెయిన్ తో కేవలం నాలుగు రోజులు మాత్రమే పనులు చేపట్టి మమ అనిపించారు.స్థానిక పీబీసీ కాలువ నుంచి దుబ్బులు కాలువ వరకు సుమారు మూడు కిలోమీటర్లు పైబడి వీర్రాజు కాలువ వుంది.ఈ కాలువ పరిధిలో సుమారు 1500 ఎకరాలు పైబడి ఆయకట్టు వుంది.అయితే కాలువ పరిధిలో గల గొల్లప్రోలు,చేబ్రోలు, మల్లవరం, నాగులాపల్లి, రమణక్కపేట ప్రాంతాలకు చెందిన రైతులుకు సంబందించిన పొలాలు ఉన్నాయి.అయితే నీటి సంఘం ప్రజా ప్రతినిధులు అందరు ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడంతో ఇటీవల చేపట్టిన కాలువ తవ్వకం పనులు ఆ ప్రాంతం పరిధిలో వున్న పొలాలు వరకు మాత్రమే చేపట్టారు.దిగువ ప్రాంతంలో కాలువ తవ్వకం చేపట్టలేదు.దీంతో పై నుంచి వచ్చే నీరు తవ్వకుండా వదిలేసిన కాలువ నుండి దుబ్బులు కాలువలోకి వెళ్ళడానికి ఇబ్బంది ఏర్పడుతుందని స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు.అసంపూర్తిగా తవ్విన కాలువ వల్ల దిగువ ప్రాంత పొలాలు ముంపుకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందంటున్నారు.చిన్నపాటి వరదలకె పొలాలు మునిగి







పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేబ్రోలు పరిధిలో గల పంట పొలాల ముంపుకు గురయ్యే అవకాశం ఉన్నందున కింద వరకు కాలువ తవ్వకం పనులు చేపట్టాలని కోరుతున్నారు.నాణ్యత లోపంతో తవ్వకం. పనులు జరగగా తవ్విన కాలువ సైతం తగిన వెడల్పు,లోతు లేక నాసిరకంగా కనిపిస్తుంది. నాలుగు రోజులు ప్రొక్లేన్ తో తుతూ మంత్రంగా తవ్వారని రైతులు విమర్శిస్తున్నారు. కాలువలో గడ్డి,,తూడు తుప్పలు కూడా పూర్తి స్థాయిలో తొలగించ లేదంటున్నారు. అలాగే పిడుందొడ్డి వద్ద గొర్రె కండి కాలువ తవ్వకం పనులు కూడా నాసి రకంగా జరుగుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కాలువను అటు ఇటు దొరుకుతున్నారే తప్ప పూడుకుపోయిన షిల్ట్ తీయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.పవన్ కళ్యాణ్ చొరవతో పిఠాపురం నియోజకవర్గ పరిధిలో మునుపెన్నడూ లేని విధంగా ఇరిగేషన్ వర్కులు జరుగుతున్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నిచోట్ల ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ లేకుండానే తూతూ మంత్రంగా కాలువ తవ్వకం పనులు చేపట్టారని రైతులు మండి పడుతున్నారు.అనుమతులు లేకపోయినా అధికారులను అడ్డుపెట్టుకొని బిల్లులు చేయించుకోవచ్చనే ధీమాతో ఇష్టానుసారంగా పనులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు రైతుల నుండి వినిపిస్తున్నాయి. వీర్రాజు కాలువ పనులు లోపభూయిష్టంగా ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపిస్తున్నారు.కాలువ పనులు నాణ్యత పై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని రైతులకు కోరుతున్నారు.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ జగ్గంపేట లో అన్నదానం

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ.



**జగ్గంపేట జూన్ 10:మనం న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతు జగ్గంపేట జనసేన ఇంచార్జి రమేష్ గారు తన సొంత ఖర్చులతో గత ఎన్నికల అన్నంతరం నుండి నిర్విరామం గా కొనసాగిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాధపు వీరబాబు, సత్తి సోమరాజు,కురుమళ్ల నాగేశ్వరావు,గంధం శ్రీను,అంకం ఓం,గోన శివ,అడబాల వీరబాబు,శ్రీమన్నారాయణ,ముత్యాల వెంకట రాజు,%వీ% శివరామకృష్ణ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రేషన్ షాప్ తనిఖీ చేసిన జెసి



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 10 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం పట్టణంలోని బుట్టాయిగూడెం రోడ్ లో ఉన్న రేషన్ డిపో ను తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రి రెడ్డి రేషన్ పంపిని విధానాన్ని పరిశీలించి డీలర్ వద్ద వివరాలు అడిగి తెలుసుకున్న జెసి

# ఆకస్మికంగా తనిఖీ



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 10(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి. మంగళవారం జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి స్థానిక మద్ది ఆంజనేయస్వామి దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా దర్శించి అనంతరం జంగారెడ్డిగూడెం ఎంఎల్ఎస్ పాయింట్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. గోదాంలోని సరుకుల నాణ్యతను పరిశీలించిన జేసి స్థానిక అధికారులకు అనేక సూచనలు సలహాలు ఇచ్చారు. స్టాక్ వివరాల గురించి సిబ్బంది వద్ద ఆరా తీసిన జెసి బియ్యం బస్తాల తూకాలలో తేడాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# ఐసిడిఎస్ సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**పోడూరు జూన్ 10 మనం న్యూస్ :** పాలకొల్లు ప్రాజెక్టు,పోడూరు మండలంలోని కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముగింపు సెక్షన్ 12వ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.మంగళవారం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కిషోరి బాలికలకు, వారి తల్లిదండ్రులకు మొదటి సెక్షన్ నుండి ఈరోజు చివరి సెక్షన్ వరకు కిషోరి వికాసం కార్యక్రమాల్లో జరిగిన అన్ని అవగాహన కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా వివరించడం జరిగింది. మరీ ముఖ్యంగా బాల్య వివాహం గురించి వాటి వలన జరిగే అనర్థాలు ఆరోగ్య సమస్యలు గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు తెలియజేసి, అలాంటి పరిణామాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు,అలాగే కిషోరి బాలికలు తీసుకోవలసిన ఆహారం, పరిశుభ్రత, జాగ్రత్తలు, సదువు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు.తదనంతరం కిశోరి వికాసం చివరి సెషన్లో పాల్గొన్న వారి అందరితో ఏసీడీపీఓ, సెక్టార్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు అందరూ కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.

# ప్రభుత్వ విప్ పిడుగు హరి ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట జూన్ 10 మనం న్యూస్ :** ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ కు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామనేని ఉదయభాను జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్య మంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ రాజకీయ సెక్రెటరీ, శాసన మండలి ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ పిడుగు హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా గురువారం , గుంటూరు జిల్లా, మంగళగిరి లోని జనసేన పార్టీ కార్యాలయం నందు పిడుగు హరి ప్రసాద్ ని జనసేన నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ , గన్నవరం మార్కెట్ యార్డు ఛైర్మన్ గరికపాటి శివశంకర్ , సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ , ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బోలియశెట్టి శ్రీకాంత్ , జనసేన నాయకులు మంటాడ విజయ్ కుమార్, డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ , గాదిరెడ్డి అమ్ములు , మద్దిల రామకృష్ణ , కొండవీటి ఈశ్వర రావు , పల్లి దుర్గా ప్రసాద్ , చెన్నకేశవ సత్యం , సమతం సత్తిబాబు , రుద్ర శేఖర్ నాయుడు, దామకొండ అశోక్ , కోన రాకేష్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందించేందుకు విద్య మిత్ర కిట్లు సిద్ధం

## ఎం ఈ ఓ ఎల్ చిట్టిబాబు



**జగ్గయ్యపేట జూన్ 10 మనం న్యూస్ :** పాఠశాల లు జూన్ 12 పునః ప్రారంభం నుంచే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు ను విద్యార్థులు కు అందించేందుకు ఆయా పాఠశాలలకు పంపినట్లు ఎంఈఓ ఎల్ చిట్టిబాబు తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా జగ్గయ్యపేట మండలం నకు చేరిన కిట్లు ను మండల విద్యాశాఖాధికారి యల్ చిట్టిబాబు మంగళవారం జగ్గయ్యపేట మండలంలోని 62 పాఠశాల లకు జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల నుండి వాహనాలు ద్వారా ఆయా పాఠశాలలకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎంఈవో చిట్టిబాబు మండలంలోని తల్లి దండ్రులు ను ఉద్దేశించి మాట్లాడుతూ జూన్ 12 తేది నుండి పాఠశాల విద్యార్థులు కు కిట్లు అందజేస్తామని సర్వ హంగులతో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే మధ్యాహ్నం భోజనం నకు సూపర్ ఫైన్ క్వాలిటీ బియ్యం కూడా పంపిణీ చేసామని మీ పిల్లలు ను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించవలిసినగా కోరు తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళితే ఫీజులు కట్టలేక చాలా మంది తల్లిదండ్రులు ఇబ్బందులు పాలవుతున్నారు.కావున అన్ని సదుపాయాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించవలిసినదిగా కోరారు. ఉపాధ్యాయులు అందరు కూడా కొత్త వాళ్ళు ఇంగ్లీష్ మీడియంలో బోధించే వారేనని కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలు ను చేర్పించవలిసినదిగా కోరారు . ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పారేపల్లి నాగేశ్వరరావు, చిల్లకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మణిమాల.రమణ , ఉపాధ్యాయులు కృష్ణయ్య,సీఆర్పీలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## - బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర




**రాజమహేంద్రవరం, జూన్ 10, మనం న్యూస్ :** మానవాళికి ఇతర జీవరాసులకు ప్లాస్టిక్ భూతంతో పెను ప్రమాదం పొంచి ఉందని, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ పేపర్లు భూమి పై ఎక్కువ ప్రాంతాన్ని ఆక్రమించి నేలలో కరగకుండా నేలను కాలుష్యం చేస్తుందని తద్వారా గాలి,నీటి కాలుష్యం ఏర్పడుతుందని పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర సూచించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాటాడారు. ప్లాస్టిక్ నిర్మూలనే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, ప్లాస్టిక్ అనే భూతాన్ని ఈ భూమిపై నుంచి తరిమి వేయాలన్నారు. అందరూ సంకల్పంతో కృషి చేస్తే తప్పకుండా ప్లాస్టిక్ ను తరిమివేయవచ్చన్నారు. ప్లాస్టిక్ సంచులను వదిలి, కాటన్ సంచులను వాడడం ద్వారా, మొక్కలను విరివిగా నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. ప్రతీ ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును అందరూ ఆచరించాలన్నారు. అడవులను, నీటి స్వచ్ఛతను కాపాడాలన్నారు.

# మద్ది ఆలయాన్ని దర్శించినకున్న జిల్లా జెసి, ఎస్పీ దంపతులు



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్10 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం లో వున్నా మద్ది ఆంజనేయ స్వామి ని మంగళవారం ఏలూరు జిల్లా జేసి ధాత్రి రెడ్డి ఎస్పీ ప్రతాప్ కిషోర్ దంపతులు దర్శించుకున్నారు. తొలుత ఆలయ ఈవో ఆలయ అధికారులు వీరికి పూర్ణ కుంభ స్వాగతం చేశారు. ఆలయంలో ప్రత్యేకపూజల చేసిన అనంతరం స్వామి వారి చిత్ర పటాన్ని ప్రసాదాన్ని ఈవో చందన అందజేసి దాన్ని ఏమంటారు నం వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. వారి వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీవో స్థానిక ఎమ్మార్వో పోలీసులు తదితరులు ఉన్నారు.

## మహిళలను దూషించడం మీడియా స్వేచ్ఛ ఎలా అవుతుంది

### ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫారం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు బ్రహ్మయ్య



**విజయవాడ జూన్ 10 ( మనం ప్రతినిధి)** : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి దేవతల రాజధాని కాదు వేశ్యల రాజధాని అని మహిళలను అవమానించే విధంగా సాగిన చర్చ సాక్షి మీడియాకు సంబంధం లేదని చెప్పడం అమరావతి ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని అదే విధంగా అమరావతి ప్రాంతం మహిళలను కించపరిచే విధంగా ఉన్నాయని మహిళల అవమానించడమేనని జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు బ్రహ్మయ్య పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగం భావ ప్రకటన స్వేచ్ఛ విషయంలో మీడియాకు సైతం కొన్ని నిబంధనలు ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఒక సముదాయాన్ని లేదా ఒక ప్రాంతాన్ని అవమానిస్తూ లేదా కించపరుస్తూ ఉండే విధంగా వ్యాఖ్యలు చేసే తీరు అలా మాట్లాడే విధానం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఆ రకంగా మాట్లాడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సాక్షి మీడియా తమకు సంబంధం లేదని చెప్పినప్పటికీ సాక్షి మీడియాలో నిర్వహించిన ఛానల్ లోనే ఆ చర్చ కొనసాగిందనే విషయాన్ని వెల్లడించారు. సాక్షి మీడియా పూర్తి బాధ్యత వహించాలని అమరావతి రాజధాని గురించి జర్నలిస్టు కృష్ణరాజు చేసిన వ్యాఖ్యలను ఖండించకపోగా వ్యంగ్యంగా అవును ఏదో ఆంగ్ల పత్రికలో చూశానని కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడడం నవ్వుతూ ఆ వ్యాఖ్యలను ఏ విధంగా సమర్థిస్తారని ప్రశ్నించారు. సాక్షి ఛానల్ లో ఉద్దేశపూర్వకంగానే ఈ డిబేట్ నిర్వహించి అమరావతి ప్రాంత ప్రజల మనోభావాలు తీవ్రంగా గాయపరిచారని మహిళలను కించపరిచారన్నారు.

## ఎంఎస్ఎంఈ ల కోసం ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కార్యక్రమం

**గాంధీనగర్ జూన్ 10 మనం న్యూస్:** భారతదేశ స్వదేశీ ఈ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ ఆన్‌బోర్డింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. స్థానిక చేతివృత్తుల కళాకారులు, నేత కార్మికులు, మహిళా వ్యవస్థాపకులు మరియు స్వయం సహాయక బృందాలకు భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగం కావడానికి వీలు కల్పించడం ద్వారా వారిని శక్తివంతం చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్‌లోకి ప్రవేశించడానికి మరియు తమ వ్యాపారాలను ఆన్‌లైన్‌లో పెంచుకోవడానికి అవసరమైన పరిజ్ఞానం , సాధనాలను ఎంఎస్ఎంఈ ఆన్‌బోర్డింగ్ వర్క్‌షాప్ అందించింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్మిక, కర్మాగారాలు, బాయిలర్స్ ఐఎంఎస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ చైర్మన్ టి. శివ శంక పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రామచంద్రపురంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్, స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపకత కోసం స్థానిక సమాజాల సామర్థ్యాలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్ ఆఫర్‌లపై సమాచారాన్ని అందించడంపై ప్రధానంగా దృష్టి సారించి తీర్చిదిద్దిన ఈ వర్క్‌షాప్ లో చేతివృత్తులవారు, నేత కార్మికులు మరియు కళాకారుల సంఘాలకు వారి వ్యాపారాలను పెంచుకోవడానికి జాతీయ మార్కెట్ అవకాశాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. రామచంద్రపురం నుండి గ్రామీణ మహిళా వ్యవస్థాపకులు, సూక్ష్మ సంస్థలు మరియు మహిళల నేతృత్వంలోని స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జి లు) హాజరైన వర్క్‌షాప్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యంతో ఫ్లిప్‌కార్ట్ నేతృత్వంలోని ఓరియంటేషన్ వర్క్‌షాప్‌లో పాల్గొన్నాయి. ఈ భాగస్వామ్యంపై ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ , "ఫ్లిప్‌కార్ట్ భారతదేశం అంతటా 1.8 మిలియన్లకు పైగా ప్రజల జీవనోపాధిని ప్రభావితం చేసింది, స్థానిక చేతివృత్తులవారు మరియు గ్రామీణ మహిళా వ్యవస్థాపకులను మా సమర్థ్ కార్యక్రమం ద్వారా ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ తో కొత్త వృద్ధి అవకాశాలను అందించడం ద్వారా వారికి మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తోంది అన్నారు.

## పి. గన్నవరం మండల పరిశీలకులుగా సతీష్ రాజు



**రావులపాలెం జూన్ 10 మనం న్యూస్.** అంబేద్కర్ కోనసీమ జిల్లా, తెలుగు యువత అధ్యక్షులు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిలువూరి వెంకట సత్యనారాయణ రాజు (సతీష్ రాజు) ను పి.గన్నవరం నియోజకవర్గంలోని పి.గన్నవరం మండలానికి తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా నియమించారు. ఈ సందర్భం గా రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. అయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతను నిర్వార్తిస్తానని చెప్పారు

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు కరువైన రక్షణ

### అత్యాచార ఘటనల్లో తక్షణ చర్యలు ఏవి?

### హెూమ్ మంత్రి మహిళ అయివుండి ఎందుకు స్పందించడం లేదు

### భారతమ్మను నిందించడం తగదు

### మహిళలకు రక్షణ కల్పించాలంటూ వైసిపి మహిళల నిరసన





**రాజమహేంద్రవరం, జూన్ 10, మనం న్యూస్ :** బాబా సాహెబ్ డా బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా విభాగ అధ్యక్షులు మార్తి లక్ష్మి విమర్శించారు. మహిళలకు రక్షణ అంటూ సీఎం చంద్రబాబు చెప్పడమే కానీ నిజానికి రక్షణ లేకుండా పోయిందన్నారు. కూటమి పాలనలో రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు భద్రత లేకుండా పోయిందని వైసిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మార్తి లక్ష్మి ఆధ్వర్యాన మంగళవారం ఉదయం స్థానిక గోకవరం బస్టాండ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా డా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల మహిళా అధ్యక్షులు పోలు విజయలక్ష్మి, ఇమంది విజయకుమారి, దాకారపు బంగారమ్మ, ముప్పిడి దమయంతి, అంగాడ సత్యప్రియ, చీరాల ఉమాదేవి, అలాగే ఎస్. భవాని ప్రియ తదితరులతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. మహిళలపై దాడులు అరికట్టాలని, వైఎస్ భారతికి క్షమాపణ చెప్పాలని మహిళలు నినదించారు.

ఈసందర్భంగా మార్తి లక్ష్మి మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే కనీసం హెూమ్ మంత్రి మహిళ అయివుండి కూడా దానిపై మాట్లాడక పోవడం దారుణమన్నారు. అత్యాచారాలకు గురైన మహిళల గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. మహిళలకు న్యాయం చేస్తామని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మహిళల రక్షణ గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మహిళలపై అత్యాచారాలు చేస్తున్నవారిని అరెస్ట్ చేయాలనీ, భవిషత్తులో మహిళలపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అలాగే సాక్షి ఛానల్ లో జరిగిన డిబేట్ లో ఒక తప్పుమాట దొర్లిందని సాక్షి ఆఫీసుల దగ్గర ఆందోళన చేయడం, భారతిని, జగన్ ని నిందించడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. భారతికి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేసారు. మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ మహిళా అభ్యున్నతి కోసం, ఎస్సీ ఎస్టీ , బడుగు బలహీన వర్గాల కోసం డా అంబేద్కర్ కృషి చేసి, రాజ్యాంగంలో హక్కులు కూడా పొందు పరిస్తే, కూటమి ప్రభుత్వం ఆ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా ఇంకా హామీలు అమలుచేయలేదని వెన్నుపోటు దినం పేరుతో వైసిపి ఆందోళన చేయడాన్ని జీర్ణించుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ కి కూటమి ప్రభుత్వం తెరలేపిందని ఆమె విమర్శించారు. అందులో భాగంగానే సాక్షి ఛానల్ లో ఒక తప్పు దొర్లిందని భారతిని నిందిస్తూ చేస్తున్న రాద్ధాంతం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తప్పు జరిగిందని సంబంధిత డిబేట్ లోని వ్యక్తులు క్షమాపణ చెప్పినప్పటికీ, సంబంధం లేని భారతమ్మను దూషిస్తూ రాద్ధాంతం చేయడంలో ఉద్దేశ్యమేమిటని ఆమె ప్రశ్నించారు. హెూమ్ మంత్రి కూడా ఒక మహిళ అయివుండి కూడా సాటి మహిళల మనోభావాలు అర్ధం చేసుకోకపోతే ఎలాగన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే,మహిళలపై, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ఆమె డిమాండ్ చేసారు.

# నీటి తీరువా పన్ను రద్దు చేయాలి

### కడియం మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్



**రాజమహేంద్రవరం రూరల్, జూన్ 10, మనం న్యూస్ :** ప్రభుత్వం వ్యవసాయ భూములు ఉన్న రైతులను నీటి తీరువా పన్ను 2022-23/24 సంవత్సరాలకు సంబంధించిన పన్ను కూటమి ప్రభుత్వం రైతులనుండి బలవంతంగా వసూలు చేయడం దారుణమని కడియం మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్ ఆరోపించారు. ఒక ఎకరాకు తొలకరికి 200 రూపాయలు, దాళ్వాకు 150 రూపాయలు మొత్తం 350 రూపాయలు ప్రభుత్వం వసూలు చేస్తుందని, వియోగదారులకు సక్రమమైన సేవలు అందించినప్పుడే పన్నులు వసూలు చెయ్యాలని అలాంటిది రైతులకు ఏవిధమైన నీటి పారుదల సౌకర్యాలు కల్పించకుండా నీటి తీరువా పన్ను వసూలు చేయడం ఆపక పోతే న్యాయస్థానాలు ద్వారా రైతుల తరపున పోరాటం చేస్తామని అధికారులకు హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు భారం అవుతుందని నీటి తీరువా పన్ను వసూలు నిలిపివేయగా ప్రస్తుతం ప్రభుత్వం గత మూడు సంవత్సరాల పన్ను ఎకరాకు 1050 రూపాయలు ప్రస్తుత ఫసలీ కాకుండా బలవంతంగా వసూలు చేయడం ఆపుచెయ్యాలని అధికారులకు కోరారు. కడియం మండలంలోని వివిధ గ్రామాలలోని రైతుల నుండి ప్రభుత్వం నీటి తీరువా పన్ను వసూలు చేస్తుందని, కానీ కడియం మండలంలో గతంలో కాలువలు, బోదులు ద్వారా నీటిని సరఫరా చేసే విధంగా ఉండేదని ఇప్పుడు అవి పూర్తిగా మట్టితో నిండిపోయి భాగుచేసేవారే లేక రైతులకు నీరు అందించలేని దీన స్థితిలో ఉండడంతో రైతులు స్వయంగా వారి వ్యవసాయ క్షేత్రాల్లో ప్రత్యామ్నాయ మార్గాలు ద్వారా బోరు బావులు మోటర్లు పంట పండించుకోవడం బోరుబావులకు ప్రతినెల విద్యుత్తు శాఖ వారు కస్టమరీ చార్జెస్ క్రింద కొంత మొత్తం రైతులనుండి వసూలు చేస్తున్నారన్నారు. కడియం మండలంలో సుమారు 3546 విద్యుత్ మోటార్లు ఉన్నాయని, ఇవికాకుండా సోలార్ విద్యుత్ ద్వారా, ఆయిల్ ఇంజన్లు ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతులు ఉన్నారని వాళ్ళనుండి కూడా నీటి తీరువా పన్ను బలవంతగా వసూలు చెయ్యడం సరైంది కాదన్నారు. రైతులు మరియు ముఖ్యంగా కౌలు రైతులు ఇప్పటికే వ్యవసాయం చేస్తున్న రైతులకు సరైన దిగుబడి రాక అనేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ రైతులకు 1050 రూపాయలు ఈ నీటి తీరువా పన్ను మరింత భారం అవుతుందని కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బోర్ల ద్వారా వ్యవసాయ చేస్తున్న రైతులకు నీటి తీరువా పన్ను రద్దు చేయాలని, లేదా వాడికి మినహాయింపు ఇవ్వాలని స్టాలిన్ ప్రభుత్వాన్ని కోరారు.

# రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫ్రీ స్కూల్స్ ఏర్పాటు



**గాంధీనగర్, జూన్ 10 మనం న్యూస్:** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫ్రీ స్కూల్స్ ఎర్పాటు చేయనున్నట్లు ఆలిండియా ప్రవేట్ స్కూల్స్ ఆసోసియోషన్ డైరెక్టర్ ఆగస్టిన్ అన్నారు. మంగళ వారం స్థానిక విజయవాడ గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో ఆలిండియా ప్రవేట్ స్కూల్స్ ఆసోసియోషన్%ఽ%గ్రామీణ విద్యా జ్యోతి భారత్ ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థుల కు ప్రాధమిక స్థాయిలో నాణ్యమైన విధ్యను శాటిలైట్ డిజిటల్ టెక్నాలజీ ద్వారా ఇంటర్ నెట్ అవసరం లేకుండా అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇటువంటి తరహాలో విధ్యను కేరళలో అందిస్తున్నట్లు ఆగస్టిన్ తెలిపారు. విధ్యార్థులకు కీలకమైన మైన ఫ్రీప్రైమరి స్కూల్ విధ్యని నాణ్యమైన విద్యను శాటిలైట్ ద్వారా డిజిటల్ టెక్నాలజీ సాహయంతో స్థానిక గ్రామీణ మహీళలు అందిస్తారని తెలిపారు. అందుకు అవసరమైన శిక్షణ స్థానిక మహిళలకు అందిస్తామని అంతేకా కుండా మహీళాలు తమ కాళ్ళపై తాము నిలబడగ లుగు తారని అన్నారు. (ఎఐపిఎస్ఎ), న్యూ ఢిల్లీ నుండి మహిళలకు నర్సరీ టీచర్స్ ఉద్యోగ సృజనదారులుగా మారేందుకు జీవితకాల అవకాశం లభిస్తుంద న్నారు. ఆనంతరం గ్రామీణ విద్యాజ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఎఐపిఎస్ఎ), మహిళల స్వయం ఉపాది పదకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల లో 3000 ఫ్రీ-స్కూల్స్ ప్రారంభించే అవకాశాన్ని అందిస్తోందని, ఈ ప్రాజెక్టును గ్రామీణ విద్యాజ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ తో భాగస్వామ్యంలో అమలు చేస్తుదన్నారు., ప్రతీ స్కూల్ కి రూ. 3,00,000/- ఆర్ధక సహాయాన్ని ఎఐపిఎస్ఎ అందిస్తుందని తెలిపారు. నర్సరీ నుండి 1 వ తరగతి వరకు పిల్లలకు డిజిటల్ విధ్యాభోధన ఉంటుదని అన్నారు. ముఖ్యంగా ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు ఈ అవకాశం వినియోగించు కోవాలని కోరారు. మహీళలకు ఇంటర్మీడియట్ ఎంటీటిసి డి.ఈఎల్.ఈడీ డిగ్రీ (ఏదైనా విభాగంలో) అర్హత కలిగిన వారం ధరఖాస్తు చేసుకోవాల న్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మహిళలకు అందించబడే సహాయం: ఉపాది అవకాశాలు (ప్లే-స్కూల్ లీడర్లుగా)టీచర్ ట్రైనింగ్ లో సహాయం యుజిసిఆమోదిత విశ్వవిద్యాలయం నుండి సర్టిఫికేషన్ లభిస్తుంద న్నారు. మీ స్వంత ప్రీ-స్కూల్ను ప్రారంభిం చాలని లేదా టీచర్ గా పని చేయాలని ఆసక్తి గల మహిళలు దిగువ అడ్రస్ కు లేదా ఇమెయిల్ కి అప్లై చేయవచ్చునని తెలిపారు.సంప్రదించాల్సిన వివరాలు: 91 7012403800, www.allindiaprivateschools.org ఈ కార్యక్రమంలో ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు

### కమిషనర్ కేతన్ గార్గ్





**రాజమహేంద్రవరం, జూన్ 10, మనం న్యూస్ :** పంచాయతీ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను స్పెషల్ ఆఫీసర్, ఆర్ఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. వేమగిరి గట్టులో చేపట్టవలసిన అభివృద్ధి పనులను గ్రామ పంచాయతీ ప్రతిపాదించగా.. మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను స్పెషల్ ఆఫీసర్ కేతన్ గార్గ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలకు రూపకల్పన చేయాలన్నారు. రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాల సమయంలో సర్వే తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. మార్జిన్లు ఫిక్స్ చేసుకున్న అనంతరం రహదారులను డ్రెయిన్ టు డ్రెయిన్ నిర్మించాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా ఎక్కడా వర్షపు నీరు నిలిచిపోకుండా డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలన్నారు. కాలువల లెవల్ సరిగా ఉండేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. మురుగు నీరు, వర్షపు నీరు ఎక్కడా నిలిచే పరిస్థితి ఉండకూడదని ఆదేశించారు. అభివృద్ధి పనులకు సంబందించి క్వాలిటి పరీక్షలు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. పనులు జరిగే సమయంలో వాహనాల రాకపోకలకు ఎటువంటి అసౌకర్య%శీ% కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజల అవసరాల మేరకు అవసరమైన విద్యుత్తు లైన్లు, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు మరియు ఇతర సౌకర్యాలను ప్రతిపాదించినట్లయితే వాటిని కూడా పరిశీలించి చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. శానిటేషన్ విషయంలో రాజీ పడవద్దని.. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలని పేర్కొన్నారు. అనంతరం కోలమూరులో పర్యటించి.. త్రాగునీటి పైపులైన్ పనులను పర్యవేక్షించారు. పారిశుద్ధ్యంపై స్థానికులను ఆరా తీశారు. ఏ విధమైన సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలియజేశారు. ఆయన వెంట వేమగిరి పంచాయతీ సెక్రటరీ రూప్ చంద్, కోలమూరు పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# సాక్షికి వ్యతిరేకంగా 100 మీటర్ల నలుపు జెండాతో మహిళల నిరసన జ్వాలలు....





### పాలకొల్లులో కూటమి మహిళల భారీ మానవహారం

**పాలకొల్లు, జూన్ 10,మనం ప్రతినిధి :** మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిన సాక్షి ఛానల్, పత్రికను వ్యతిరేకిస్తూ వంద మీటర్ల జెండాతో కూటమి మహిళలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో వచ్చిన టిడిపి, జనసేన, భాజపాలకు చెందిన కూటమి మహిళలు చేయి చేయి కలుపుతూ నల్ల జెండా తో పాటు నల్లటి బెలూన్లు పట్టుకొని భారీ మానవహారం నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి, పట్టణ వార్డు నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాక్షి ఛానల్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాజధానిపై విషపూరిత వ్యాఖ్యలు , మహిళలను అసభ్యంగా మాట్లాడిన సాక్షి పేటెంట్ జర్నలిస్టు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అందుకు బాధ్యులైన జగన్, సతీమణి భారతి రెడ్డిలు క్షమాపణ చెప్పాలని, సాక్షి ఛానల్ ను, పత్రికను మూసివేయాలని మహిళలంతా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూటమి మహిళా నాయకులు మాట్లాడుతూ మహిళలను అసభ్యంగా మాట్లాడిన కార్యక్రమాన్ని ప్రచారం చేసిన సాక్షి ఛానల్ పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కి ఎటువంటి ఇబ్బంది కలక్కుండా పార్టీ శ్రేణులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు పాలకొల్లు పట్టణ మహిళా అధ్యక్షురాలు దబ్బా ఎస్తేరు రాణి, కార్యదర్శి పెండ్యాల భవాని, సంగుల విజయలక్ష్మి,పులి మాదురి, అంబాల లక్ష్మీ జ్యోతి, మధ్యమహాలక్ష్మి,రెల్లి రమాదేవి, కాసాని శశిరేఖ, పోతుల మంగాదేవి,ద్రాక్షరపు జ్యోతి,తాళ్లూరు విజయలక్ష్మి, కౌరు నాగలక్ష్మి,కొండేటి లక్ష్మి, పారుపల్లి కనకదుర్గ,పాల నాగలక్ష్మి, తాళ్లూరు విజయలక్ష్మి,దేవగానుగుల వరలక్ష్మి,జనసేన వీర మహిళలు మైగాపులు పద్మ, రియా ఇంటికి క్రాంతి, వాక నాగమణి, మురాల విజయలక్ష్మి,బీరా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.ఈ నిరసన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, మహమ్మద్ జానీ, కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, శిడగం సురేంద్ర, కొల్లు ప్రసాదు, పీతల శ్రీనివాస్, పొట్నూరి శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, అల్లం తాతాజీ, సలాది బాబు, నాయుడు మల్లుల వెంకట్, గాదే చిన్న వెంకన్న, తమ్మినేడి సత్యనారాయణ,రావాడ్ వెంకటేశ్వరరావు, మద్దు సత్యనారాయణ,ముచ్చర్ల శ్రీనివాస్,మేడిశెట్టి కేశవ, వందరపు శ్రీనివాస్, వాకా శ్రీనివాస్,అన్నా బత్తుల దుర్గారావు, మండల రాంప్రసాద్, కిలారి రామారావు, రోజు తదితరులు వచ్చి సంఘీభావం తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం జూన్ 10 మనం న్యూస్ :** రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. పంచాయితీ రాజ్ ప్రాజెక్ట్ నుంచి 70 లక్షలు రూపాయల నిధులతో దేవరపల్లి నుండి కొత్తపాలెం లో నిర్మించనున్న నూతన రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుంచి 15.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండ్లు కోల్పోయిన బాధితులకు 8 సం" గడిచిన అందని నష్టపరిహారం



**మైలవరం జూన్ 10 మనం న్యూస్:** మైలవరం టు నూజివీడు రోడ్డు విస్తరణలో చంద్రాల గ్రామంలో సుమారు 65 మందికి ఇల్లు వారి స్థలాలను కోల్పోయినారు. 2016-17 సంవత్సరంలో ఈ రోడ్డు విస్తరణ జరిగింది, నాటి నుండి నేటి వరకు బాధితులకు సుమారు 6 కోట్ల 75 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించవలసి ఉంది, నేటి వరకు నష్టపరహారం అందకపోవటంతో నేడు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ, మండల రెవెన్యూ మరియు జిల్లా అధికారుల నిర్లక్ష్యం మూలంగా చంద్రాల గ్రామానికి చెందిన బాధితులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. ఈ రోడ్డు విస్తరణ జరిగిన తర్వాత అనేక మంది కలెక్టర్లు మండల రెవెన్యూ అధికారులు మారారని అయినా కూడా బాధితులకు న్యాయం జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి తిరిగి ఇబ్బందులు పడటం మూలంగానే రెవెన్యూ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించవలసిన పరిస్థితి వచ్చిందని వారు అన్నారు. నాడు మంత్రిగా ఉన్న ఉమామహేశ్వరావు కానీ నేడు ఎమ్మెల్యే కాని ఒక్క ప్రజాప్రతినిధి కూడా స్పందించకపోవడం దుర్మార్గం అని అన్నారు. ఎన్నికల సమయంలో తప్ప ప్రజల కష్టాల సమయంలో పట్టించుకోని ప్రజాప్రతినిధులు ఎందుకు అని ప్రశ్నించారు, రెండు గంటలపాటు నిరసన కొనసాగించగా ఎమ్మార్వో కలెక్టర్ మీటింగ్లో ఉన్నానని 15 రోజులు గడువు కావాలని 15 రోజుల్లో డబ్బులు పడే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని, కార్యాలయంలో ఉన్న డిప్యూటీ తాసిల్దార్ని మరియు ఆర్%ఉ%బి అధికారులను పంపించి హామీ ఇవ్వడంతో కార్యక్రమాన్ని విరమించినారు. 15 రోజుల్లో సమస్య పరిష్కరించకుంటే తమ గ్రామంలో రాస్తారోకో దిగుతాం గ్రామ ప్రజలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకట్ రెడ్డి, చంద్రాల గ్రామ బాధితులు శివప్రసాద్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీవాణికి ఘన సత్కారం



**కాట్రేనికోన జూన్ 10 మనం న్యూస్ :** ఈ వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో కాట్రేనికోన లో ఫ్రెండ్లీ క్లబ్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత సంగీత శిక్షణ "స్వర కామాక్షి" కార్యక్రమం లో భాగంగా, సంగీత కళాకారిణి ఆణివిళ్ళ శ్రీవాణి సుబ్బలక్ష్మి చే శ్రీ తేజస్విని జ్యోతిషాలయం వేదిక గా నెల రోజుల పాటు నిర్వహించిన కార్య క్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఫ్రెండ్లీ క్లబ్ సభ్యులు మరియు ఉచిత స్వర శిక్షణ పొందిన బాలబాలికలు శ్రీవాణిని ఘనంగా సత్కరించారని ఫ్రెండ్లీ క్లబ్ వ్యవస్థాపకుడు ఆకొండి నాగ రవీంద్ర జోగయ్య శాస్త్రి తెలియజేసారు. స్వర వాణి మిత్ర అనే బిరుదు పురస్కార ప్రశంసా పత్రము సుబ్బలక్ష్మికి అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంధి నానాజీ, తాతపూడి లక్ష్మి నారాయణ మూర్తి, చెరకు శివయ్య, మల్లాడి రాధాకృష్ణ, కోటిపల్లి నరేంద్ర, మాజీ తెలుగు అధ్యాపకురాలు ఆకొండి సూర్యకాంతం, ఆకొండి లీల, వి. మాధవి, పార్థు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఎర్ర చెరువు మట్టి త్రవ్వకాలు



**మైలవరం జూన్ 10 మనం న్యూస్:** అనుమతులు లేకుండా అక్రమంగా స్థానిక మండలం పొందుగల గ్రామం ఎర్ర చెరువు నుండి మట్టి తోలకాలు, మూడు జెసిబిలు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఏర్పాటు చేసి వెంచర్లకు తరలిస్తున్న మట్టి, గ్రామంలోని పొలాల మెరకల అనుమతుల కోసం దరఖాస్తు చేశారని, ఇంకా అనుమతులు ఇవ్వలేదన్న ఇరిగేషన్ ఏఈ.

## ప్రతిభ పురస్కారానికి బేతని విద్యార్థులు




**కాట్రేనికోన జూన్ 10 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ప్రతిష్టాత్మకమైన ప్రతిభా పురస్కారం 2025 అవార్డులకు కాట్రేనికోన మండలం ఉప్పూడి బేతని స్కూల్ కి చెందిన మట్టపర్తి లక్ష్మి, కొప్పాడి జ్యోతి , పోలిశెట్టి ప్రణతి ఎంపికైనట్లు బెతని స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్ రాణి తెలిపారు. అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్ లో జరిపిన ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ మరియు డాక్టర్. రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ వివరించారు. విజేతలను బేతని స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉపాధి కూలీలకు వెంటనే బకాయిలు చెల్లించాలి




**వేలేరుపాడు, జూన్ 10, మనం న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు మంగళవారం నిరసన వ్యక్తం చేసి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఉపాధి పని చేసే వారికి కూలి సక్రమంగా అమలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధి పనులు చేసిన కూలీలకు దాదాపు 100 రోజులు పూర్తవుతున్న ఇంతవరకు వారి ఖాతాల్లో డబ్బులు జమ లేదని వెంటనే జమ చేయాలని అలాగే బకాయిపడిన దానికి వడ్డీతో చెల్లించాలన్నారు. పనికి వెళ్తేనే ఇల్లు గడిచే పరిస్థితి అనేకమంది పేద కుటుంబాలకు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఏ పనులు ఉండవని కేవలం ఉపాధి పని మీద ఆధారపడి అనే కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి కూలీల కు రావలసిన నగదును ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి.మునీర్ జిల్లా కార్యవర్గ సభ్యులు కారం. ధారయ్య, మండల కార్యదర్శి బాడిశ. రాము బంధం.అర్జున్,తాటి. దుర్గారావు బంధం.నాగేశ్వరరావు ఎర్ర. మధు కురిమెళ్ళ. వెంకటేశ్వర్లు,సుడే. ప్రసాద్, కంగాల. గంగరాజు, తెల్లమ్. మహేష్,సోడే.సత్తిబాబు కరక.ముత్యాలు,బుడిపిటి.జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రతిభ" ను సాధించిన "శ్రీ వాణి" చిన్నారి

### కలెక్టర్ చేతులు మీదుగా ప్రతిభా పురస్కారం



**కాట్రేనికోన జూన్ 10 మనం న్యూస్ :** పదవ తరగతి ఫలితాలలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరం కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన చిన్నారులకు అందిస్తున్న" షైనింగ్ స్టార్ "( ప్రతిభా పురస్కారం ) బహుమతిని కూడా పొందటం జరిగిందని " శ్రీవాణి " విద్యాసంస్థల అధినేత తాతపూడి సుబ్బారావు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని కొప్పిశెట్టి హర్షితా భాగ్య కోనసీమ జిల్లాకలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, డీఈవో సలీం భాషా, పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తదితరుల చేతుల మీదుగా 20వేల నగదు, ప్రశంసా పత్రం, పతకం అందుకున్నట్లు ఆయన తెలియజేశారు. పురస్కారాన్ని అందుకున్న చిన్నారిని వైస్ ప్రిన్సిపాల్ టి.సత్యవతి దేవి, పి. వ్యాసమూర్తి శర్మ (తంబి ), కే. ప్రసాద్, ఎస్. కృష్ణ, శిరీష, గౌరీ తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# శరవేగంగా డ్రైన్ ల కాంక్రీట్ పనులు..

### మంగిన వెంకటరమణ, మాజీ పంచాయతీ ఉప సర్పంచ్, పోలవరం..





**పోలవరం, జూన్ 10 మనం న్యూస్ :** పోలవరం మండలంలో స్థానిక జగన్నాథపేట వీధిలోనున్న పంచాయతీ డ్రైనేజీ కాంక్రీట్ పనులు సరవేగంగా జరుగుతున్నట్లు పోలవరం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మంగిన వెంకటరమణ తెలిపారు. జగన్నాధపేటలో జరుగుతున్న డ్రైనేజీ కాంక్రీట్ పనులను మంగళవారం స్థానిక ఎంపిడిఓతో కలిసి ఆయన పరిశీలించారు.గత దశాబ్దాల కాలం నుండి జగన్నాథ పేట నుండి ఎడ్లగూడెం వరకు డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షపు నీరు, మురుగునీరు ఏకమై జగన్నాధపేట,కొత్తపేట, కొత్త నూతన గూడెం లను ముంచెత్తి తీవ్ర ఇబ్బంది కలిగించేదని,ప్రస్తుతం డ్రైనేజి కాంక్రీట్ పనులు పూర్తవుతే వర్షపు నీరు, మురుగునీటి సమస్యలు తొలగిపోతాయని మంగిన వెంకటరమణ అన్నారు. ఎన్నో సంవత్సరాలనుండి సమస్యగా ఉన్న డ్రైనేజి సమస్యకు పరిష్కారం చూపిన మాజీ ఉప సర్పంచ్ ను పలువురు ప్రసంశించారు. డ్రైనేజీ పనులను పరిశీలించిన వారిలో పోలవరం ఎంపిపి సుంకర వెంకట రెడ్డి, పోలవరం ఎంపిడిఓ చెరుకూరి శ్రీనివాస్ బాబు, పంచాయతీ మాజీ వార్డు సభ్యులు పట్నాల నారాయణ రావు, కొ ఆప్షన్ సభ్యులు చాన్, రాంకీ తదితరులు ఉన్నారు.

## ప్రధాని మోడీ సుపరి పాలన లో సంక్షేమ కార్యక్రమాలు పై అవగాహన



**కాట్రేనికోన జూన్ 10 మనం న్యూస్ :** బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆదేశంతో కాట్రేనికోన మండలంలో చెయ్యరు పంచాయితీ లో పరిధిలో నరేంద్ర మోడీజీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి 11 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా దేశం లో జరుగుతున్న సూపరిపాలన గురించి, నరేంద్ర మోడీ అమలు పరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ముద్ర యోజన పథకం, కిసాన్ సమ్మాన్ నిధి యోజనా పథకం, సుకన్య సమృద్ధి యోజనా పథకం, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార పథకం, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, గరీభి హటావో పథకం ఉచిత రేషన్ బియ్యం పథకం, అసంగిట కార్మికులకు ఇన్సూరెన్స్ పథకం, కరోనా సమయం లో ప్రజలను ఆదుకోవడం, ఉజ్వల ఉచిత గ్యాస్ పథకం లాంటి ప్రజాసంక్షేమపథకాల గురించి ప్రజలకు మంగళవారం తెలియజేయడమైనది. కార్యక్రమం లో , బిజెపి మండల అధ్యక్షులు మట్ట శివప్రసాద్, బిజెపి నియోజవర్గ కన్వీనర్ గొల్ల కోటి వెంకటరెడ్డి, జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, మండల పూర్వ అధ్యక్షులు మట్టా సూరిబాబు, ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం టీచర్ నూకల స్వాతి ఉప్పల ధనలక్ష్మి మండల సెక్రెటరీ కొత్తలంక సురేష్ బీబీవీ నారాయణస్వామి నంద్యాల వెంకన్న బాబు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు,

## షైనింగ్ స్టార్స్ 2025 అవార్డుకు ఎంపికైన నీలాద్రి రావు పేట శ్రీ సహస్ర విద్యానికేతన్ విద్యార్థులు.

### అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్.





**జగ్గంపేట జూన్ 10: మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే షై నింగ్ స్టార్ 2025 అవార్డుకు జగ్గంపేట నియోజక వర్గం,గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట శ్రీ సహస్ర విద్యానికేతన్ కు చెందిన ఇద్దరు విద్యార్థినిలు ఎంపికయ్యారని స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.మణికంఠ కుమార్ తెలియజేశారు. మంగళవారంజగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకవర్గ మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ఎంపికైన బి .నవ్య శ్రీహారిక, బి .అర్చనలకు అభినందనలు తెలియజేసి మీరు ఇలాగే చదువులలో రాణించి మంచి ఉన్నత స్థితికి చేరాలని ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందుకున్న 20 వేల రూపాయలు నగదు, మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలచర్ల నాగేంద్ర చౌదరి, శ్రీ సహస్ర విద్యానికేతన్ విద్యాసంస్థ హెడ్మాస్టర్ సత్యనారాయణ, టీచర్స్ గంగాధర్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సాక్షి మీడియా ప్రతినిధులుపై చర్యలు తీసుకోవాలి

### మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేసిన సాక్షి మీడియా పై ధ్వజమెత్తిన కొత్తపేట మహిళలు.

### రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని వినతిపత్రం సమర్పించారు.





**కొత్తపేట జూన్ 10 మనం న్యూస్.** రాష్ట్రంలో మహిళలను కించపరుస్తూ వాఖ్యలు చేసిన వైసిపి నేతలు, సాక్షి మీడియా, కొందరు మీడియా ప్రతినిధులుపై చర్యలు తీసుకోవాలని, వారిని సమర్థిస్తున్న వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తన వైఖరిని మార్చుకుని మహిళలకు క్షమాపణ చెప్పాలని కోరుతూ మహిళా సంఘాలు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. .కొత్తపేట పంచాయతీ నుండి పోలీస్ స్టేషన్ రోడ్డు, మెయిన్ రోడ్డు గుండా బస్టాండ్ సెంటర్లో గల రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని వినతిపత్రం సమర్పించారు. మహిళలను కించపరిచే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మీ, మాజీ సర్పంచ్ సరెళ్ళ సరిత, ఉప్పలపాటి పావని తదితరులు పాల్గొన్నారు.

## కిషోరి వికాసం ముగింపు కార్యక్రమం



**కాట్రేనికోన జూన్ 10 మనం న్యూస్ :** ఐ సి డి ఎస్ సీడీపీవో ముదునూరి నీహారిక ఆధ్వర్యంలో కాట్రేనికోన మండలంలోని 22 సచివాలయాల పరిధిలోని అంగన్వాడీ సెంటర్ల నందు కిశోరి వికాసం ముగింపు కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించటం జరిగింది. పల్లంకుర్రు 2 సచివాలయం నందు సర్పంచ్ నాతి అలివేణి నడవపల్లి సచివాలయం నందు సర్పంచ్ దొమ్మేటి పల్లవి హాజరై కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడారు కార్యక్రమం నందు కిశోరి బాలికలు మరియు తల్లిదండ్రులతో బాల్యవివాహాలు అరికట్టేందుకు "ప్రతిజ్ఞ" చేయించారు.ర్యాలీ నిర్వహించారు.యోగా చేయించటమైనది. నడవపల్లి సచివాలయం నందు సూపర్వైజర్ కే వి వి ఎస్ తులసి కుమారి,పల్లంకుర్రు 2 సచివాలయం నందు కుమారి లంకే వెంకట రమణి కార్యక్రమాలకు హాజరయ్యారు. కార్యక్రమాలకు ఏ ఎన్ ఎం లు, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు అధిక సంఖ్యలో కిశోరి బాలికలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భద్రాచలం రాములోరి పాదయాత్రగా కిివ్వక భక్త బృందం..



**కుక్కునూరు, జూన్ 10 మనం న్యూస్ :** మండలం లోని కివ్వాక గ్రామానికి చెందిన రామభక్తులు 52 మంది పాదయాత్రగా భద్రాచలం మంగళవారం నాడు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారికి ఆ రాముల వారి ఆశీస్సులు ఉండాలని ,వారి పాదయాత్ర సక్రమంగా జరగాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రాద్రి రామయ్య దర్శనం జరగాలని, నేటి కాలంలో గ్రామస్తులు అందరూ కలిసి పాదయాత్రగా వెళ్లడం గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ పాదయాత్రకు తరలివెళ్లిన భక్త బృందం లో చిలకల కృష్ణ, బట్టు వీరబాబు, మాధవి, రమణ, విమల ,మారేశ్వరి, కామేశ్వరి మాధవి ,రేవతి, శ్రీను ,కొరయ్య, రాంబాబు, నరేష్, అరుణ, సీతారత్నం, అనూష, రమాదేవి,మీనాక్షి,చిన్నారి,జ్యోతి,కెకుమారి, తదితరులు పాల్గొన్నారు

## చిన్నారి శ్రావణి ని ఆశీర్వదించిన ఉచ్చిల రవి



**అమలాపురం జూన్ 10 మనం న్యూస్ :** వారా మహేశ్వర రావు మనువరాలు, శ్రావణి ఆఫ్ సారీ కార్యక్రమం కిన్నెరా గ్రాండ్ హెూటల్ నందు ఘనంగా జరిగాయి. కార్యక్రమం లో డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ సెక్రటరీ ఉచ్చిల రవి కుమార్ పాల్గొని చిన్నారి శ్రావణి ని ఆశీర్వాదించినట్లు అయన తెలిపారు. కార్యక్రమం లో వి వాసంతి రిటైర్డ్ ఎస్ ఐ గిడ్డి ధనరాజు, రిటైర్డ్ ఎస్ ఐ గిడ్డి అప్పారావు, ఏ పి ఎస్ పి గిడ్డి నారాయణ మూర్తి, చింతా వేణు, ఉచ్చిల ప్రశాంత్, దుక్కిపాటి రవి కుమార్, మాకే సతీష్, ఉచ్చిల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న ట్రాన్స్ జెండర్లు



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 10 మనం న్యూస్ :** జంగారెడ్డిగూడెం 27వ వార్డు ముడియం లక్ష్మణ్ నగర్ లో మానవత్వం చాటుకున్న ట్రాన్స్ జెండర్ లు ఇక్కడ స్థానిక నివసిస్తున్న ట్రాంజెండర్ గురువు కారం రమ్య నేతృత్వంలో ఇల్లు దగ్ధమైన ఆటో జీవనాధారం చేసుకునే నాగేంద్ర కుటుంబానికి 32 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది అనిత మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో సంతృప్తిగా ఉన్నది అంటూ అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వయసు మీనా సోనీ రాధిక లక్ష్మి అవంతిక సత్య శృతి నిత్య విజ్జు

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**మైలవరం జూన్ 10 మనం న్యూస్:** మైలవరం లోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు నటసింహ, నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్, టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ ఏర్పాటు చేసి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయితో ముగ్గురు అరెస్ట్

### 2 కేజీల 400 గ్రాముల గంజాయి స్వాధీనం

**రాజమహేంద్రవరం, జూన్ 10, మనం న్యూస్:** గంజాయి స్వీకరిస్తూ, విక్రయించ డానికి సిద్ధమైన ముగ్గురు వ్యక్తులను మంగళవారం అరెస్ట్ చేసి వారివద్దనుండి 2 కిలోల 400 గ్రాముల గంజాయిని స్వాధీన పర్చుకున్నట్లు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ శివ గణేష్ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాజమ హేంద్రవరం గోదావరి ఒడ్డున స్థానిక సుబ్బయమ్మ ఘాట్ రైతు బజార్ పక్కన గల పామాయిల్ తోటలో ముగ్గురు వ్యక్తులు వద్ద గంజాయి ఉన్నట్లు రాబడిన సమాచారంపై టు టౌన్ ఎస్ఐ శ్యాంసుందర్, రాజమండ్రి అర్బన్ డిప్యూటీ తాసిల్దారు మరియు సిబ్బందితో రైడ్ చేయగా పారిపోతున్న ముగ్గురు వ్యక్తులను దూది లీలా త్రినేష్, కోణాల స్వరూప్ కుమార్, బచ్చు డేవిడ్ రాజు లను పట్టుకొని విచారించగా పాడేరు నుండి మి మూడు కిలోల గంజాయి కొనుగోలు చేసి తెచ్చామని, దానిని కొంత సేవించగా మిగతాది పొట్లా లుగా కట్టి అమ్ముదామని ఉద్దేశంతో ఇక్కడ ఉన్నామని విచారణలో తెలిసినట్లు తెలిపారు. గంజాయిని స్వాధీన పరుచుకొని వారిని అరెస్టు చేయడం జరిగినదన్నారు. ఈ ముగ్గురు వ్యక్తులు గతంలో నేర చరిత్ర కలిగిన వారేనన్నారు.

మనం

బుధవారం 11 - 06 - 2025

# వరి సాగు కోసం "విప్లవాత్మక" కలుపు సంహారిణి రైస్‌యాక్ట్ ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం, జూన్ 10, మనం న్యూస్ :** కలుపు మందుల (హెర్బిసైడ్) విభాగంలో తన ఉనికిని విస్తరించడంపై దృష్టి సారించి, భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ రసాయన ఉత్పత్తుల సంస్థ గా పేరుగాంచిన క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ (సీసీపీఎల్) నేడిక్కడ పరిశోధన ఆధారిత కలుపు మందుల వేరియంట్‌ను విడుదల చేసినట్టు క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ డైరెక్టర్ అంకుర్ అగర్వాల్ తెలిపారు. ఈ విభాగంలో తన వృద్ధిని మరింతగా పెంచుకోవడానికి, మార్కెట్ లీడర్‌గా తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి, సీసీపీఎల్నేడు వరి సాగు కోసం ప్రత్యేకంగా రూపొందించిన రేపటి తరంఉత్పత్తి రైస్‌యాక్ట్ను ఆవిష్కరించిందని చెప్పారు. ఒకసారి ఇది ప్రవేశపెట్టిన తర్వాత, రైస్‌యాక్ట్ 3 లక్షల ఎకరాల వరిని కవర్ చేస్తుందని, కీలకమైన మార్కెట్లలో 2.5 నుండి 3 లక్షలకు పైగా ప్రగతిశీల వరి రైతులతో నేరుగా అనుసంధానించబడుతుందని అన్నారు. రైస్ యాక్ట్ ఆవిష్కరణతో, క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ హెర్బిసైడ్ (కలుపు సంహారకాల) పోర్ట్‌ఫోలియో 8 శాతం పెరగగలదని, ఈ ఆవిష్కరణలో భాగంగా, క్రిస్టల్ ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక లోని కీలక మార్కెట్లలోరైస్‌యాక్ట్ ను ప్రవేశపెడుతోందన్నారు. రైస్‌యాక్ట్అనేది శక్తివంతమైన, ఎర్లీ పోస్ట్ ఎమర్జెన్స్ (కలుపు వచ్చి, పంట మొక్కలు ఇంకా పూర్తిగా మొల వక ముందు ఉపయోగించేద) కలుపు మందు. ఇది రెండు అత్యంత ప్రభావవంతమైన క్రియాశీల పదార్థాల– "ట్రయాఫమోన్" (20 శాతం), "ఇథాక్సిసల్ఫ్యూరాన్" (10 శాతం) – సమ్మిళితంగా ఉంటుందని, ఇది ఆకు, నేల ఆధారిత నియంత్రణను అందించే బలమైన ద్వంద్వ చర్యను అందిస్తుందని చెప్పారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రాపిడో కార్యకలాపాల విస్తరణ

**గాంధీనగర్ జూన్ 10 మనం న్యూస్:** ప్రముఖ రైడ్‌హైలింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన రాపిడో, ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించింది. ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం, తాడిపత్రి నగరాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తున్నది. ఈ కీలకమైన మైలురాయి ద్వారా, రాపిడో ఆంధ్రప్రదేశ్‌లో సౌకర్యవంతమైన, సరసమైన, అందుబాటులో ఉండే ప్రథమ, తుది మైలు రవాణా కోసం వినియోగదారుల ఆదరణ పొందుతున్న ప్రముఖ ప్లాట్‌ఫారమ్‌గా తన స్థానాన్ని మరింత బలపరిచింది. ఇది దేశవ్యాప్తంగా 500 నగరాల్లో సేవలు విస్తరించాలని రాపిడో లక్ష్యంగా పెట్టుకున్న దిశలో ముందుగడ స్థానిక రవాణా వ్యవస్థలను రూపుమాపడంలో సంస్థ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది.

# ఘనంగా ముగిసిన కిషోరి వికాసం కార్యక్రమాలు



**రావులపాలెం జూన్ 10 మనం న్యూస్.** మండలంలో కిషోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాలు ఘనంగా ముగిసాయి. మండల పరిధి పొడగట్లపల్లిలో ఐసిడిఎస్ కొత్తపేట సిడిపిఓ ఎ గజలక్ష్మి ఆదేశాలతో సూపర్ వైజర్ నాగసత్యవేణి ఆధ్వర్యంలో కిషోరి వికాసంలో భాగంగా బాల్య వివాహాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్ వైజర్ నాగసత్యవేణి మాట్లాడుతూ మే 2 నుండి జూన్ 10 వరకు ప్రభుత్వం తలపెట్టిన కిషోరి వికాసం శిక్షణా కార్యక్రమాలు కిషోరి బాలికలకు ఎంతగానో దోహద పడతాయన్నారు. 12 అంశాలు పై మరియొక సారి పునః సమీక్ష నిర్వహించి ఆఖరి రోజు కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు వలన కలిగే దుష్ పరిణామాలు గూర్చి వివరించారు. అలాగే బాల్యవివాహాల నిషేధ చట్టం, ఆత్మ రక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతలపై అవగాహన కల్పించి ఆత్మ స్థైర్యం తో ముందడుగు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో మహిళా పోలీసు, అంగన్వాడీ కార్యకర్తలు, అధికసంఖ్యలో తల్లులు, కిషోరి బాలికలు పాల్గొన్నారు.

# రాపిడో కార్యకలాపాలు విస్తరణ

## రాపిడో ద్వారా 9 మిలియన్ల మందికి ఉద్యోగ అవకాశాలు

**ఏలూరు, జూన్ 10, మనం న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ రైడైలింగ్ ప్లాట్ఫారమ్ అయిన రాపిడో, ఆంధ్రప్రదేశ్లో తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ మరియు ఆటో సేవలను ప్రారంభించిందని రాపిడో సంస్థ ప్రాంతీయ ప్రతినిధి పవన్ గుంటుపల్లి అన్నారు. ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం మరియు తాడిపత్రి నగరాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తుందన్నారు. ఈ కీలకమైన మైలురాయి ద్వారా, రాపిడో ఆంధ్రప్రదేశ్లో సౌకర్యవంతమైన, సరసమైన మరియు అందుబాటులో ఉండే ప్రథమ మరియు తుదిమైల రవాణా కోసం వినియోగదారుల ఆదరణ పొందుతున్న ప్రముఖ ప్లాట్ఫారమ్గా తన స్థానాన్ని మరింత బలపరిచిందన్నారు. ఇది దేశవ్యాప్తంగా 500 నగరాల్లో సేవలు విస్తరించాలని రాపిడో లక్ష్యంగా పెట్టుకున్న దిశలో ముందుగడ స్థానిక రవాణా వ్యవస్థలను రూపుమాపడంలో సంస్థ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. గిగ్ ఎకానమీకి అండగా ఉంటున్న దేశాల్లో ఒకటిగా భారతదేశంలో రాపిడో ఇప్పటికే దేశవ్యాప్తంగా 9 మిలియన్లకు పైగా ఉద్యోగాలను సృష్టించిందని, ఈ విస్తరణతో, కంపెనీ 1 లక్ష కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించి, స్థానికులకు ఆర్థిక స్వాతంత్ర్యం, సౌకర్యవంతమైన సంపాదన సామర్థ్యాన్ని అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు. రాపిడో ప్రస్తుతం రోజుకు 4 మిలియన్లకు పైగా రైడ్లను అందిస్తుందని, దేశంలోని ప్రముఖ రైడ్–హెయిలింగ్ ప్లాట్ఫామ్లో తన స్థానాన్ని పటిష్టం చేసుకుందన్నారు. ఈ సేవలు అందుబాటులోకి రావడంతో స్థానికులు ఇప్పుడు రాపిడో యాప్పై ఆధారపడవచ్చు అని, పనికి వెళ్లడం, సమీపంలోని ప్రజా రవాణా కేంద్రాల వరకు వెళ్లగలగడం, లేదా పట్టణంలోని యా ప్రాంతాలకు తేలికగా వెళ్లేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజలకు నమ్మదగిన రవాణా సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, వారు తమ పట్టణాల్లో చక్కగా ప్రయాణించగలిగే విధానాన్ని మెరుగుపరచడానికీ దోహదపడుతుందని, కేవలం రవాణాతో పాటు, ఈ ప్రారంభం ద్వారా వందలాది మంది స్థానిక యువతకు జీవనోపాధి అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ఇప్పుడు వారు రాపిడో క్యాప్టెన్లుగా చేరి ఆదాయం పొందగలుగుతారని, ప్రయాణికులను స్థానిక క్యాప్టెన్లతో కలిపించడం ద్వారా మేము రవాణా ప్రత్యామ్నాయాలను మెరుగుపరచడమే కాదు, స్థానిక ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

# కిశోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమం పెద్ద రావి గూడెం లో...






**కుక్కునూరు, జూన్ 10 మనం న్యూస్ :** కిశోరి వికాసం 2.0 వేసవి సెలవుల్లో భాగంగా చివరి రోజు కార్యక్రమం మంగళవారం నాడు పెద్దారవి గూడెం పంచాయతీలో జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం అనేది యుక్తవయస్సు బాలికల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన ఒక కార్యక్రమం అని, ఇది బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం, బాల్య వివాహాలు, ఆత్మరక్షణ మరియు ఇతర అంశాలపై అవగాహన కల్పించేందుకు సహాయపడుతుంది అని పిల్లల శారీరక, మానసిక, సామాజిక, మరియు భావోద్వేగాల అభివృద్ధి గురించి వివరిస్తుంది. ఇది శిశువు పుట్టినప్పటి నుండి ప్రారంభమై, కౌమార దశ వరకు కొనసాగుతుంది. బాల వికాసం యొక్క ప్రధాన లక్ష్యాలు గురించి అంగన్వాడీ సిబ్బంది సునీత మాట్లాడుతూ శిశువుల శారీరక పెరుగుదల,అభివృద్ధి, వారి మానసిక మరియు భావోద్వేగాల అభివృద్ధి, వారి సామాజిక నైపుణ్యాల అభివృద్ధి, వారి భాషా మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాల అభివృద్ధి, వారి ఆలోచన సమస్య పరిష్కార నైపుణ్యాల అభివృద్ధి గురించి కృషి చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ నాగలక్ష్మి,విజయ, హేమలత, దుర్గ యేసుమని, లక్ష్మి కాంతం, వీణ, సత్యవతి, అలానే జనసేన గ్రామ కన్వీనర్ గాడిద వెంకటేశ్వర్లు,నాయకులు బొక్క బాబు రావు,పోలాగని నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత..



**పాలకొల్లు, జూన్ 10,మనం ప్రతినిధి :** జై భీమ్ యువసేన ఫౌండేషన్ గమళ్ళ పేట ఆధ్వర్యంలో ప్రతి నెల పదవ తేదీ క్రమం తప్పకుండా ఒక కుటుంబాన్ని గుర్తించి వారికి సహాయం అందించ డం గత మూడు సంవత్సరాలుగా జరుగుతుందని, అందరు బాగుండాలి అందులో మన సహకారం ఉండాలి అని ఫౌండేషన్ వ్యవస్థాపకఅధ్యక్షులు గెడ్డం సునీల్ గవాస్కర్ అన్నారు. గౌరవ అధ్యక్షులు భవానీ ప్రసాద్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వాళ్ళకి ఇలా చేయూతనివ్వడం గొప్ప ఆనందాన్నిస్తుందని, ప్రతి ఒక్కరు తన తోటి వారికి ఏదో ఒక విధంగా సహాయ పడాలని చెప్పియున్నారు. జై భీమ్ యువసేన ఫౌండేషన్ సభ్యులు సహకారంతో జూన్ నెలకు పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు కు చెందిన గూడూరి సరస్వతి కి యాక్సిడెంట్ లో ఒక కాలు పోగొట్టుకున్న ఆమెకు వైద్య సహాయం నిమిత్తం ఈరోజు అనగా 10/06/25 గురువారం నాడు రూ.18,500/- (పద్దెనిమిది వేల ఐదు వందల రూపాయలు) జై భీమ్ యువసేన ఫౌండేషన్ సభ్యుల చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెడ్డం సునీల్ గవాస్కర్, గౌరవ అధ్యక్షులు మానవతావాది రాయపూడి భవానీప్రసాద్ , ఆపద్బంధు వాలంటరీ బ్లడ్ బ్యాంక్ అధినేత ఈదుపల్లి శ్రీధర్ సోషల్ సర్వీస్ మెన్ సతీష్ , శ్రీ వైష్ణవి స్కూల్ ప్రిన్సిపల్ హరీష్ ఆదిత్య స్కూల్ ఇంగ్లీష్ టీచర్ సత్యనారాయణ , మొదలైన వారు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**తాళ్లపూడి, జూన్ 11 మనం న్యూస్ :** ప్రజలందరికీ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపడుతోందని కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలం మలకపల్లి పి.హెచ్.సి ఆవరణలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన పబ్లిక్ హెల్త్ యూనిట్ ను నియోజక వర్గ ప్రముఖులు, ఆంధ్ర సుగర్స్ సి.ఎం.డి పెండ్యాల అచ్చిబాబు తో కలిసి ఎమ్మెల్యే ముప్పిడి ప్రారంభించారు. ఈ సందర్భన్గా మలకపల్లి వచ్చిన ఇరువురికీ గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరి, స్థానిక టీడీపీ నాయకులు స్వాగతం పలికారు. ఆసుపత్రి వైద్యురాలు డా. అన్నపూర్ణ, డా. సుచందన లు ఎమ్మెల్యే కు స్వాగతం పలికారు. హెల్త్ యూనిట్ లోని పలు విభాగాలను మాజీ ఎమ్మెల్యే టి.వి. రామారావు, వీరి వెంట ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంట మణి రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు మద్దిపట్ల శివరామ కృష్ణ లు వున్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్న దానం కార్యక్రమం




**పాలకొల్లు, జూన్ 10,మనం ప్రతినిధి :** వాసవి క్లబ్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా అంతర్జాతీయ అధ్యక్షుని ఇరుకుల రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహణలో భాగంగా మంగళవారం పాలకొల్లులో ఉన్న పెద్ద సాయిబాబా ఆలయం సమీపం నందు గల విశ్వ మానవ వేదిక వృద్ధాశ్రమం నందు అన్నదానం నిమిత్తం అయినటువంటి ఖర్చును మన క్లబ్ పూర్వ అధ్యక్షులు అయినటువంటి సంకా వెంకట మురళీకృష్ణ స్పాన్సర్ చేయడం జరిగింది. మన సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధ్యక్షులు పాదర్తి వెంకట నాగేశ్వర రావు కృతజ్ఞతలు తెలిపారు.

# జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ



**జగ్గయ్యపేట జూన్ 10 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామ హై స్కూల్ నందు గత వారంలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ గ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటిలోపములను గుర్తించిన 84 మందికి ఈరోజున సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం , వైవిఎస్ రెడ్డి , రావూరి విశ్వనాథం , రావూరి శ్రీనివాస రావు, మహేష్ ,ఆలూరి రమణ తదితరులు పాల్గొని కళ్ళజోడులను అందజేయటం జరిగిందని జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు తెలియజేసినారు . కంటి శుక్లములు, పొరలు ఉన్నవారికి త్వరలో శంకర్ నేత్రాలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్ చేయించబడునని తెలియజేసినారు.

# బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందిని ఘనంగా సత్కరించిన పెనుగంచిప్రోలు ఎస్ ఐ అర్జున్



**జగ్గయ్యపేట జూన్ 10 మనం న్యూస్ :** బదలీలో భాగంగా పోలీస్ స్టేషన్ నుంచి వేరే స్టేషనులకు వెళ్తున్న కానిస్టేబుళ్లకు ఎస్ఐ అర్జున్ ఆత్మీయ సత్కార నిర్వహించారు. సాధారణ బదిలీలలో భాగంగా పెనుగంచి ప్రోలు పోలీస్ స్టేషన్ నుంచి వివిధ పోలీస్ స్టేషన్ లకు వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్స్ నరేన్ కుమార్,సురేష్ లను పెనుగంచిప్రోలు ఎస్ ఐ అర్జున్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

# ముగిసిన శిక్షణా తరగతులు




సమావేశంలో మాట్లాడుతున్న హజ్రతయగుప్త




ముగిసిన శిక్షణ తరగతులు

**గాంధీనగర్ జూన్ 10 మనం న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్ రెండు రోజుల పాటు గాంధీనగర్, సన్ స్టార్ హోటల్ లో నిర్వహించగా 28 మంది పాల్గొని శిక్షణ పొందారు. అంతర్జాతీయ అధ్యక్షులు ఎరుకుల రామకృష్ణ, మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు వేముల హజరత్తయ్య గుప్తా, యాడా నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సిద్దా సూర్య ప్రకాష్, కార్యదర్శులు గార్లపాటి శ్రీనివాస్, బోడా సాయి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించి, మెళుకువలు తెలుపుతూ వాసవి క్లబ్ ద్వారా శిక్షణ పొందిన వీరు సంస్థ చేస్తున్న ప్రజోపయోగ సేవా కార్యక్రమాల పట్ల ప్రజలకు వివరించి వారికి ఉపయుక్త పడేలా కృషి చేయాలని సూచించారు. పైలట్ ఫ్యాకల్టీ గా గంపా నాగేశ్వర రావు వ్యవహరించగా రామారావు, పృథ్వీరాజ్, నాగరాజు, నరేంద్ర సహకరించగా , కందుల సురేష్ కుమార్ చైర్మన్ గా వ్యవహరించారు. వాసవి జిల్లా గవర్నర్ సాయి సునీత పాల్గొన్నారు.

## దంతాలు విపరీతమైన నొప్పిగా ఉన్నాయా..?

# ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!

దంతాల నొప్పి అనేది సహజంగానే చాలా మందికి తరచూ వస్తుంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. దంత క్షయం, చిగుళ్ల వ్యాధి, విరిగిన దంతాలు లేదా ఇన్‌ఫెక్షన్ వంటి కారణాల వల్ల దంతాల నొప్పి వస్తుంది. కొందరికి నొప్పి తక్కువగా ఉంటుంది. ఇంకొందరికి నొప్పి భరించలేనంతగా ఉంటుంది. దంతాల నొప్పి ఉంటే ఏ ఆహారాలను కూడా తినలేకపోతుంటారు. అయితే సాధారణ దంతాల నొప్పి అయితే పలు ఇంటి చిట్కాలను పాటిస్తే తగ్గిపోతుంది. అదే దంత క్షయం, ఇన్‌ఫెక్షన్, విరిగిన దంతాల వల్ల నొప్పి వస్తుంటే మాత్రం కచ్చితంగా డెంటిస్ట్‌ను కలవాల్సి ఉంటుంది. సాధారణ దంతాల నొప్పిని తగ్గించుకునేందుకు పలు ఇంటి చిట్కాలు అందుబాటులో ఉన్నాయి. అవేమిటంటే..

**ఉప్పు నీళ్లు..**

అర టీస్పూన్ ఉప్పును ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో వేసి బాగా కలిపి నోట్లో పోసుకుని పుక్కిలించాలి. ఇలా రోజులో వీలున్నన్ని సార్లు చేస్తుంటే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు నీళ్లను పుక్కిలించడం వల్ల ఇది సహజసిద్ధమైన డిసిన్‌ఫెక్టెంట్‌గా పనిచేస్తుంది. దంతాల మధ్యలో చిక్కుకుని నొప్పికి కారణం అయ్యే ఆహార పదార్థాల అవశేషాలను తొలగిస్తుంది. దీంతో వాపు తగ్గి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒక శుభ్రమైన వస్త్రంలో కొన్ని ఐస్ క్యూబ్స్ వేసి బాగా చుట్టి కోల్డ్ ప్యాక్‌ను తయారు చేయాలి. దీన్ని సమస్య ఉన్న చోట బయటి వైపు దవడ లేదా బుగ్గపై పెట్టాలి. కనీసం 15 నుంచి 20 నిమిషాల పాటు ఇలా చేయాలి. రోజులో ఇలా వీలున్నన్ని సార్లు చేస్తుంటే దంతాల నొప్పి తగ్గిపోతుంది. చల్లదనం వల్ల రక్త నాళాలు కుచించకుపోతాయి. దీంతో వాపు తగ్గుతుంది. నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**లవంగాలు..**

లవంగాల నూనెను 2 లేదా 3 చుక్కలు ఒక కాటన్ బాల్‌పై వేసి దాన్ని నేరుగా నొప్పి ఉన్న దంతంపై పెట్టాలి. దీన్ని కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత తీసేయాలి. ఇలా రోజులో వీలున్నన్ని సార్లు చేయాలి. లవంగాల నూనెలో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ సెప్టిక్, అనస్థెటిక్ గుణాలను కలిగి ఉంటుంది. నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. వాపును తగ్గిస్తుంది. లవంగాల నూనెకు బదులుగా నేరుగా లవంగాలనే ఉంచవచ్చు. 1 లేదా 2 లవంగాలను నొప్పి ఉన్న దంతంపై పెట్టాలి. కొద్దిగా ఉమ్మి వచ్చే వరకు ఉండాలి. అనంతరం లవంగాలను కొద్దిగా కొరకాలి. దీంతో లవంగాల్లో ఉండే మిశ్రమం బయటకు వస్తుంది. ఇది దంతాలపై చేరుతుంది. ఈ సమయంలో లవంగాలను 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఇదే స్టెప్స్‌ను రిపీట్ చేస్తుండాలి. దీని వల్ల కూడా దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వెల్లుల్లి..**

ఒక వెల్లుల్లి రెబ్బను దంచి మెత్తగా చేసి దాన్ని నేరుగా నొప్పి ఉన్న దంతంపై అప్లై చేయాలి. అందులో కొద్దిగా ఉప్పు కూడా కలుపుకోవచ్చు. కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచి తీసేయాలి. తరువాత నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తుంటే దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లిలో సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో వాపు తగ్గి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వాడిన పెప్పర్ మింట్ టీ బ్యాగ్‌ను తీసుకుని చల్లారిన తరువాత దాన్ని నొప్పి ఉన్న దంతంపై 20 నిమిషాల పాటు ఉంచాలి. పెప్పర్ మింట్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే దంతాల నొప్పి నుంచి బయట పడవచ్చు.



# ఈ ఆహారాలు థైరాయిడ్ ఔషధాలు



మన శరీర జీవక్రియలు సక్రమంగా సాగడంలో థైరాయిడ్ గ్రంధిది కీలకపాత్ర. పోషకాహార లోపం, మారిన జీవనశైలి వల్ల ఎంతోమంది థైరాయిడ్ సమస్యల బారినపడుతున్నారు. అందువల్ల థైరాయిడ్ ఆరోగ్యానికి అండగా నిలిచే కొన్ని రకాల పదార్థాలను మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.

**ఉసిరి:** ఇందులో విటమిన్ సి ఎక్కువ. థైరాయిడ్ ఆరోగ్యానికి ఉసిరి గొప్ప ఉపకారి. ఇది వెంట్రుకలకు మంచి టానిక్ కూడా. చుండ్రును నివారిస్తుంది. కుదుళ్లను బలోపేతం చేస్తుంది. మాడుకు రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది. అలా వెంట్రుకల పెరుగుదలకు దోహదపడుతుంది.

**కొబ్బరి:** థైరాయిడ్ రోగులకు కొబ్బరి ఉత్తమమైన ఆహారం. మందకొడిగా సాగే జీవక్రియల క్రమాన్ని కొబ్బరి మెరుగుపరుస్తుంది. ఇందులో మీడియం చైన్ ఫ్యాటీ ఆమ్లాలు (ఎంసీఎఫ్ఏ), మీడియం చైన్ ట్రై గ్లిజరైడ్స్ (ఎంటీసీ) పుష్కలం. ఇవి జీవక్రియ రేటు మెరుగుపడటంలో సహాయపడతాయి.

**గుమ్మడి గింజలు:** గుమ్మడి గింజల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. మన శరీరం విటమిన్లు, మినరల్స్‌ను గ్రహించడంలో జింక్‌ది కీలకపాత్ర. శరీరంలో థైరాయిడ్ హార్మోన్‌ను సమన్వయం చేయడంలో, సమతూకంలో ఉంచడంలో సహాయకారిగా ఉంటుంది.